శ్రీరస్తు.

ఆర్త లింగ శతకము

ఆకుల గురుమూర్తి గారిచే

రచియింపబడి

విజయనగరం

బుక్కుసెలర్సు అండు గ్లాసు మర్చెంట్సు

ఆర్. సంజీవిరావు అండు సన్, వారిచే

స్వకీయ,

శ్రీరామానుజ విలాస ముద్రాక్షరశాలలో

ముద్రితమై ప్రచురింపబడియె.

1924.

వెల రూ. 0-1-0

శ్రీరస్తు.

శ్రీగురుభ్యోనమః

ఆత్మలింగశతకము

శ్రీపరశివనీదు శృంగారతత్వంబు
నీమహీతలంబు నెచ్చుగాను
నేను జెప్పఁబూన నేర్చితినీకృప
నఖిలజీవసంగ యాత్మలింగ ౧
నీతిభక్తియోగ నిజమెల్లగురుమూర్తి
నెప్పిశతకమిల్లు జేసినాఁడు
రంపుదీనిఁజూడ రక్తిగామీరెల్ల
నఖిలజీవసంగ యాత్మలింగ. ౨
శంక బట్టకండి శాస్త్రజ్ఞుడనఁగాను
వంక లెంచకండి వైరమునను
మనసునిల్పిదీని మర్మంబు దెలియుఁడి
అఖిలజీవసంగ యాత్మలింగ.

[illegible]తాంతరత్యు [illegible]పాల నైను
ధ[illegible] జనులకున్న ధర్మమాదియు
అందుకొ జకునేను యూదినేజెప్పితి॥ స। ౬
నాకుభయ్యములేదు, నన్ను మీరేమన్న
నన్నవారునాకు నాత్మప్రియులు
ఉన్నదున్నయట్లు లూహించిజెప్పెద । య॥ ౭
వరసబెట్టినేను నశోతు పద్యాలు
సరసులైతెదీని జన్క-గాను
గన్నవారికెల్ల గల్గును సౌఖ్యంబు। అ॥ ౮
మొదటపగములేక మూడురేకులచెట్టు
మదనుకొమ్మలైదు తూగులాడి
కొమ్మకొమ్మలందుకోటికాయలుగాచె। వ॥ ౯
ఏమిచిత్రమదియు యెట్లుసృజించెనో
పత్రమొకటిలేదు ఫలములేదు
వేరులేదుజూడ వేత్తలకీజాడ। ల॥ ౧౦
ప్రాణవమందునైదు ప్రాణాటలుబెట్టి
జపములాయొనయ్య [illegible]తసముగను.

ఆదియుజీవయాయ మాపైదిశివమాయ| స॥ ౯
మాయదెలియరాదు మాయమూలము లేదు
మాయవాయురూప మాయెమమత
మమతోడబుట్టు మహాదహంకారంబు |ఆ॥ ౧౦
ఐదులైదులిరువదైదైన మాయకు
దొరతనంబువచ్చె దురితమెచ్చె
భ్రాంతియంతయాయె బ్రహ్మాండమెంతాయె|స॥ ౧౧
వాహ్యాదానిశక్తి వస్తాదుగిరియును
విస్తరించి బ్రహ్మవిష్ణుశివుల
బట్టిభ్రాంతిబెట్టిబలమెల్లదిగమ్రింగె|స॥ ౧౨
బలముదప్పినట్టి బ్రహ్మాదిమూర్తులు
కలనుజెందిలేచి కల్వరించి
ప్రట్టరూపుదాల్చె చింతించిచింతించి |ఆ॥ ౧౩
పంచవన్నెలైన పంజరంబిది యహహా
మంచిచిలుకయిందుమటముదీర్చి
మంటలామనయ్య మాణిక్యములయాట|ఆ॥ ౧౪
ఛిలుకపలుకులంపు చిత్రిహ్మనుష్ప్యపి

ఆత్మలింగ శతకము.

కలుషులోనుపలుకు పదిలపఱచి
వలపుబుట్టినట్లు వచియింపుచున్నది। యా॥ ౧
వలపు జెందిరయ్య వనితలు మగవారు
పరమచిలుక కొఱకు పరుగులెత్తి
పట్టలేకతుదకు భ్రాంతులపాలైరి। యు॥ ౧
పట్టతరముగాదు పాతాళముననంటి
బ్రహ్మపట్టమునకు బారుచుండు
భ్రమలువిడచిదాని ప్రాప్తినిగనవలె। న॥ ౧
సాధ్యపడదుయెంత సామంతుడైనను
సత్యశాంతసమర సాత్వికులకె
మోహమొందునయ్య మోక్షకాంతామణి। యు॥ ౧౮
శాంతమతినిబూని చాదస్తములుమాని
చింతదీరగురుని సేవజేసి
పరితగించిముక్తి పణతినిగనవలె। న॥ ౧౯
ముక్తికాంతియెంత మూర్ఖులలోగాని
చిక్కుబెట్టునట్టి సిద్ధునైన
చిక్కదయ్యయల్ప చీకాకుమతులకు। న॥ ౨౦

తామసంబువిడక తత్వంబుగనరాదు
రాజసంబువిడక రాదుముక్తి
సాత్వికంబుమోక్షసాధనమైయుండు। న॥ ౨౧
మనసుజాతివిడచి మమకారమణచక
మునులుకొందరు భ్రమ మునిగినారు
నరుడుస్థిరముగనుట నమ్మరాదామాట। న॥ ౨౨
మొదట మనసు జయము ముఖ్యయోగంబని
తెలియలేకధరను దిరిగనేని
కుదరకక్కసించి కుక్కలాగుచెడిచు। న॥ ౨౩
కుక్కవంటిమనసు కుదురుగా జేసియు
నిటలమధ్యదృష్టినిలిపెనేని
పటుతరైక్య బ్రహ్మభావంబుగల్గును। ఆ॥ ౨౪
అప్పుడాత్మయందునధికవిశ్రాంతియు
గల్గిచంచలంబు గట్టిపోయి
గాలిలేనిదివ్వెగతిగాప్రకాశించు। వ॥ ౨౫
తావునిల్పకున్న సుఖమొందగనరాదు
త్రోవనిల్పకున్న మమతవిడదు

చూపుమనసునంటి చూడర సుజ్ఞాని॥ య॥ ౨౬
రెండుగిరులమధ్య రేవతియనుచుక్క
చుక్కనడుమనుండు సుధపురంబు

పురమునంటిచూడు పురహరుడచటుండు॥ న॥ ౨౭
మనసునిల్పియముని మర్మంబు దెలిసితే
తనపురాకృతంబు దెప్పిపోవు

పరమయోగమునకు బాటయుగల్పించు॥ న॥ ౨౮
మండలములమూటి మధ్యనుషోడశ
కళలనుపూర్ణచంద్ర కాంతియుండు

కాంతియందు మనసు కరిగినయోగంబు॥ ఆ॥ ౨౯
మూడుయేర్లుపొంగి ముల్లోకములుగ్రుంగ
నడచివేయునటుగ మూలమేమొ

గాంచలేనియోగి ఘనుడెట్టులౌనురా॥ ఆ॥ ౩౦
మాటలుబహునేర్చి మర్మజ్ఞులను గాంచి
వారితోను భేదవాదమాడి

కరినిగాంచికుక్క కలవరంబందరిబు॥ ఆ॥ ౩౧
మాటలాడినట్లు మఱివేదసిద్ధాంత

ఆత్మలింగ శతకము.

మార్గమందు మనసు మనుపలేని
మాటకుమ్మరింటమసిపుండ చందంబు| ఆ|| ౩౨
ధారణాదియోగ దారెరింగినయోగి.
మేరువంపు జేరి మేను మఱచి
తాను తాన యై చెడి తలపేమిలేకుండు| స|| ౩౩
అట్టియోగి మహిల నవనిజనించడు
బట్టబయలుతనకు పట్ణమాయె
కొలనువిడిచిహంసగోతికి జేసినా| ఆ|| ౩౪
వేల్పులెందుకయ్య వేషంబులెందుకు
సాధనంబు లేని చదువులెల్ల
శోకమిడక మనసు బేజారియైయుండు| స|| ౩౫
తోలుకొండడీని తోమ్మిదివందలు
గండుపులులుచుట్టు గాచియుండు
కొండశిఖరమందుకోమలియొకతుండు| స|| ౩౬
కామరూపిదాని కామించిజనులెల్ల
కొండకొచ్చిపులుల కొఱతబడిరి
తెరుడైతెవులుల ద్రుంచికొంటెక్కను| ఆ|| ౩౭

ఝంటనాగస్వరము జాడ దెలిసూదితె
పుట్టలోనయున్న భుజగముప్పుడు
పట్టుబడునుమంచి పరమయోగ్యైతేను। య॥ ౩౮
ఘంటనాదహ్వాదయు గగనంబుపైమ్రోగు
గగనమున్నచోటుఁగానరాదు
పరమగురునికరుణ బడయుని నరులకు। వ॥ ౩౯
చెవులుమూసుకున్న చతురతలవిగావు
మాంసపిండ తనువు మరచినట్లు
ప్రణవమంత్రసిద్ధి ప్రాప్తింగనులె। వ॥ ౪౦
నల్లతామరాకు నవమరంధ్రములోన
కుండలనిడిపాము గుర్లుబెట్టి
తెంపుపిల్లలిని రేయిబగలఱచెను। వ॥ ౪౧
అట్టినాదనంబు యఖిల వేదార్థంబు
సకలమునులు సూకలు సన్నుతంబు,
నికరమైనయోగ నిష్టయాచంబను। వ। ౪౨
సాంఖ్యయోగ మెఱిగి సకలేంద్రియంబులు
సంచరింపుచున్న సంజ్ఞగాంచి

పంచియెంచినైన పరమా... ...నవలె॥న॥ ౪౩
పంచతత్వములను పంచీ ...
మంచియతులమన్న వ... ...
కంచమందుగజము గ్రు... ...ం ।బ॥ ౪౪
మాకు దెలిసినంత మర్మంబు ... ...ను
మఱియు లేదటంచు మా... ...లెల్ల
వరరితో ...నునొకరు నా... ...ంచు...న్నారు ।అ। ౪౫
తెలిసినామటంచు తేటగాబల్కి...
యేమి దెలసివారు యెందుకో ఱకు
తర్క వాదమునకొ ధర కీర్తికో స మొ ।గా॥ ౪౬
తనదు నెత్తిమీద దన్నె మకర్మంబు
వేడలుటకునగురుని వెదకి వెదకి
పూజ జేయుము క్తి బొందుటకొరకయ్యా। యు॥ ౪౭
అందుకొఱకుగాని యాత్మజ్ఞానంబులు
నాటగాదుబొమ్మ లాటగాదు
నాట మెఱిగిమాయ మాతనుదాటుటము।యు॥ ౪౮
అంతరాత్మ నెఱిగి యానంద మొందక

భ్రాంతిదయ్యములచేఁబట్టఁబడిన
చింతదీరదయ్యా చీకాకువిడదయ్యా ।య॥ ౪౯
బాహ్యదృష్టివిడచి బైలందులక్షించి
లక్ష్యమందుమూఁడు లక్షణములు
దెలిసినట్టివాఁడు దేవుఁడనంబడు ॥న॥ ౫౦
విషయగుణములెల్ల విడువనినరులకు
విశదపడదుమోక్ష విమలసృష్టి
విషయగుణములందువిషమున్నదోయన్న ।న॥ ౫౧
విషయభ్రమలుగెలచి విజ్ఞానమును దెలిసి
[illegible]సిపదార్థమెఱిగి యాత్మఁగలసి
[illegible]సత్వమైన వెనుక భయమేమియున్నది। య। ౫౨
పంచ[illegible]గులున్న పాపమధ్యంబున
మించిబ్రహ్మకళయు మెఱయుచుండు
గాంచిదానియందు గలసినశివయోగి ।య॥ ౫౩
దినమునిర్వికల్ప దిట్టసమాధిచే
తనదుపూర్వకర్మదలగిపోవు
గాని వేఱువిధము గనరాదు మోక్షంబు। న॥ ౫౪

సరుడు గురుని జేరి నాలుగు సేతలు
జేసి నేని నిజము జెప్పనయ్య
జెప్పఁగా నెమాయ చప్పుడు చల్లారు। న॥ ౫౫
ఏమి జేసి లేమి యేకాగ్రచిత్తంబు
జేసి నేని తనకు జెల్లుఁ గ్యాన
జెల్లు నను చుదిష్టి చెందవృత్తి జేయునా। ల॥ ౫౬
నెమ్మి బ్రహ్మ విష్ణు డానందరూపుండు
అతని కేమి బాధయాత్మ బోధ
లభ్యాలసాక్షి సపన్న యును॥ ౫౭
తేప నీప్రయోగ చు నిష్ఠ
నావమందు బ్రహ్మ భావ మొకరి
వధానమతి నిజక్కగావిహారించు। న॥ ౫౮
మాత్రసిద్ధుఁడతని మహాగణంబు మాగణంబు
ప్రకృతియందు నతని జన్మజప్త
అతని వెంటదిరుగు నమిత దేవగణాంబు। ల॥ ౫౯
అతని దర్శనమున నడవి లోకసంఘకు
పాపమెల్లఁ బాసి పరమగతికి

శ్రోత్రవేదకులకును బోధించును మనసందు। న॥ ౬౦

సజ్జనులనుగాంచి సాష్టాంగపడలేక
మొగ్గ తగ్గ కోడి ముగిసినట్లు
ఉబ్బిగబ్బి వేత్తనాబుబ్బైజూడు। న॥ ౬౧

వద్దువద్దుయికను వస్త్రాదు లొసఁగుచు
ప్రొద్దుబోయెజగతి పోషింపుమాయని
క్రొద్దిగడయుదీని గుర్తెఱుంగనైడిపోయెను। న ౬౨

సర్వతంబుకంటె భాగ్యమైనదిగాను
శుభకరంబు మోక్షశోభితంబు
గురునిభక్తిలేని కుచితులకెల్లను। న॥ ౬౩

అల్పసంశయంబు లర్థవిరోధముల్
తనకులేని తత్త్వధర్మములను
చూచిప్రశ్నజేయు కుమతులు ధరలోన। న॥ ౬౪

అట్టిప్రశ్నములకు నాయుత్తరంబైన
చెప్పనేరకుంటె చపలులెల్ల
చప్పుగానుజూచి చప్పట్లుజఱతురు। న॥ ౬౫

దాసులకికమాయె దండములెండాయె

దాసుల కుపదేశ కాలమాయె
యేమిచెప్పవాను ఈశ్వరతత్వంబు| స|| ౬౬
ఎన్నగనుఅయంటు రాజహంసున్నట్లు
తత్వవేత్త యట్లు తలపులేక
నిత్యమొక్కరీతి నిజసమాధినియుండు| స|| ౬౭
మాటలధికమాడు వానికి మదివుండు
కోటచెడిన గాజు కోతివుండు
పేదవానిబ్రతుకు పెక్కువిధములవుండు| అ|| ౬౮
గురువులందు మంచిగుణవంతులందును
కోరచూపుమనసు కోపగూపు
చపలుడిట్టులుండు చిరవాసరముకీతి| స|| ౬౯
మంచివారులేరు మహీస్థలంబున
మనకువలదు దుష్ట మతుల చెల్మి
మంచికోఅకునీదు మౌనంబుబూనుము| య|| ౭౦
మౌనమనుచు భ్రమసి మాటలుమానిన
మౌనమదియగు గాదు మాయవిడదు
మనసుకల్మషంబు మానినమౌనంబు| య|| ౭౧

కాయసిద్ధిగోరి గహనంబులను జేరి
వాయుభక్షణమున వనరేనేని
మాయలేనవ్రతుడకు మంటిపాలైపోను ।।యో।। ౭౨
యోగములకురాజయోగంబుమఱిహెచ్చు
మంత్రములను ప్రణవమంత్రమెచ్చు
పంచముద్రలందు పరమశాంభవిహెచ్చు ।।యో।। ౭౩
రాజయోగమోక్ష రాజ్యాభిషిక్తుడై
తనదుగృహముననున్న ధర్మమెల్ల
పాలనంబుజేసి పరవశుండైయుండు ।।యో।। ౭౪
బంటులింద్రియములు పనులెల్ల జేయంగ
మనసుమంత్రిగాను మసలుచుండు
తన్నుతానగన్న తత్వంబుతద్రూపి ।యో। ౭౫
పంచవింశకుండు పాపపుణ్యప్రంపు
సంచితాగమాది సకలకర్మ
లోలుడగుచుదిరుగు లోవెలిగుజీవప్పి ।।యో।। ౭౬
విత్తుచేత చెట్టు వెలసినరీతిగా
కర్మచేతజన్మ గల్గుచుండు

కర్మభ్రాంతి విడచి కలియుగాత్ములెల్ల॥ స॥ 22
సకల సంకటంబుసంసారసంకుల
జంకె డొంక వంక రంకు బొంకు
చాలునయ్య దీని చెప్ప నేచప్పన॥ స॥ ౨౩
త్రిగుణరూపమాయె త్రిపురంబు లెల్లను
త్రిగుణమందు జగము తిరుగుచుండు
త్రిగుణ మిడిచి ముక్తి తెరవును గనవలె॥ స॥ ౨౪
నాల్గువిధములుగను నరులకందరికిని
బోధ జేసినట్లు బుధజనములు
శాస్త్రరీతిగాను చాటిరి వినరేమి॥ యు॥ ౩౦
మూడు తనువులకును మూడవస్థలకును
ముఖ్యమైన సాక్షి మూలకీవేదా
గానలేని యోగి ఘనుడెట్లులాయెరా॥ యు॥ ౩౧
అట్టిబ్రహ్మపదము పట్టిగానట్టి
పరమయోగిచరిత భావనెల్ల
నరులశక్యమగునె పఠించిబోధింగ॥ యు॥ ౩౨
భాలమర్త్యరీతిబలుకుపిశాచము భాతి

భావమందు భేద భావ మిడిచి
తిరుగుచుందురయ్య గురువులు ధరలోన। న॥ ౮౩
ఘటజలంబులందు గగనచాయున్నట్లు
కుటిలజగముతోడ గూడియున్న
అతివిలక్షణార్థ సిద్ధినిజదించును। న॥ ౮౪
ధ్వంసకవులుధరను దండెత్తియున్నారు
బుధులపైనియుద్ధబుద్ధిబూని
ఓర్వలేని భేద వాదయుద్ధమునకు। న॥ ౮౫
భూసమాధికొఱకు భువిలోను జనులెల్ల
బుద్ధియందు నాశ బూనినారు
బుధులకికను దిక్కు బుట్టదుగాబోలు। న॥ ౮౬
తెగదు భూసమాధి తత్వజ్ఞానములేని
నరులుకోరెనేని నరకమగును
బుధుల కొఱకు నదియు పూజిత గలిగుండె। న॥ ౮౭
ఆత్మజ్ఞానమనెడి యగ్నిచేగాలిన
తత్వవేత్త తనువు తప్పకుండ
భూసమాధి జేసి పూజింప వలెనదెల్। న॥ ౮౮

నిద్రమానివేసి నే చికూర్చుండిన
భద్రముగ మూఢ బద్ధజనులు
నిద్రలోను యోగనిద్రను గనలేక। య॥ ౨౯
౦ద్రమాని రాదు నిద్రపూనగ రాదు
నిద్రలోన యోగ నిద్ర దెలిసి
ముద్రలోను బ్రహ్మమూర్తిని చూడరా॥ య॥ ౩౦
యోగముద్రగన్న యోగీంద్రు డెఱిగంఢ
నిద్రనున్న నేను నిశ్చలుండు
నిద్రగాదు యది యు నిర్వికల్పసమాధి। య॥ ౩౧
మాయమబ్బు విచ్చి మైదీక లైపోయె
చీకటంతజగము జక్కపోయె
యేమితోచదాయె యొకటే కుమారుపాయె। స॥ ౩౨
తాడుభుజగ భ్రాంతి దారుచోర భ్రాంతి
గగనమందుకుసుమ గట్టి భ్రాంతి
గలిగినట్లుజగము గలుగుచుతొలగును। స॥ ౩౩
పట్టసంశయంబువచ్చిందివచ్చింది
~~~ మొదటలేని మూర్ఖాలేసము
~~~

భావమందు భేద భాస మిడిచి
దిరుగుచుందురయ్య గురువులు ధరలోన॥ స॥ ౮3

ఘటజలంబులందు గగనచాయున్నట్లు
కుటిలజగముతోడ గూడియున్న
అతివిలక్షణార్థ స్థితినిజదించున॥ స॥ ౮౪

ధ్వంసకవులుధరను దండెత్తియున్నారు
బుధులపైనియుద్ధబుద్ధిబూని
ఓర్వలేని భేద వాదయుద్ధమునకు॥ స॥ ౮౫

భూసమాధికాలకు భువిలోను జనులెల్ల
బుద్ధియందు నాశ బూనినారు
బుధులకికను దిక్కు బుట్టదుగాబోలు॥ యా॥ ౮౬

తగదు భూసమాధి తత్వజ్ఞానములేని
పసులకోరెనేని నరకమగును
బుధుల కొరకు నదియు పూజిత గలిగుండె॥ స॥ ౮౭

ఆత్మజ్ఞానమునొడి చూగ్ని చేగాలిన
తత్వవేత్త తనువు తప్పకుండ
భూసమాధి జేసి పూజింప వలెనదుల్॥ స॥ ౮౮

నిద్రమాని వేసి నెగడి కూర్చుండిన
భద్రమనిరి మూఢ భక్తజనులు
నిద్రలోను యోగనిద్రను గనలేక। య॥ ౫౯
నిద్రమానరాదు నిద్రపూనగరాదు
నిద్రలోను యోగనిద్ర దెలిసి
ముద్రలోను బ్రహ్మమూర్తిని జూడరా॥ య॥ ౬౦
యోగముద్రగన్న యోగీంద్రు డతిగాఢ
నిద్రనున్న నేమి నిశ్చలుండు
నిద్రగాదు యిదియు నిర్వికల్పసమాధి। య॥ ౬౧
మాయమబ్బు గ్రమ్మ మైచీకటైపోయె
చీకటంతు జగము జిక్కిపోయె
యేమితోచదాయె యెఱుక కుమరుపాయె। న॥ ౬౨
తాడు భుజగ భ్రాంతి దారుచోర భ్రాంతి
గగనమందు కుసుమ గట్టి భ్రాంతి
గలిగినట్లు జగము గలుగుచు తొలగును। న॥ ౬౩
పట్టసంశయంబు వచ్చింది వచ్చింది
మొట్ట మొదట లేని మూర్ఖతనము

స్త్రీచూడఁబోతె పసలేకపోయెరా। య॥ ౯౪
ధ్యానయెఱుకబట్టిమర్దించలేనట్టి
స్థానవులకుయోగ మార్గములను
జెప్పినాను యిందుచిత్రంబుగాముందు య॥ ౯౫
చిత్తశుద్ధిలేనిచీకాకుమతులకు
భక్తియోగజ్ఞాన భావమెల్ల
జెప్పవలెనుయిట్లు జెప్పకతీరదు। య॥ ౯౬
రాతినేలచెట్టురసహీనమైనట్లు
కఠినచిత్తమందుకారులకును
యచలబోధకగదు యార్యులుజెప్పరు। య। ౯౭
పుచ్చువిత్తనంబు భూమిలో వేసినా
జచ్చుగాని మొలక సాగదెందు
కుచ్చితాత్ములకును కుదరదుతత్వంబు। య॥ ౯౮
విజముజెప్పనేని నిష్టూరమొచ్చును
చెప్పరాదునిజము జగతినొష్ట
అధిక పరమరహస్య మచలసిద్ధాంతంబు। స॥ ౯౯
అచలమంటె కొందరతికోపగింతురు

అంతుపరమునందు యుండలేక
అంధకారంబునందు రాత్మలై యుందురు। య॥ ౧౦౦
సాధనంబుచేతసాధ్యంబుగాదిది
పట్టుతరముగాని పట్టుబడదులు
పట్టినమటంచు పలికెరికొందరు। య॥ ౧౦౧
నామరూపులేదు నానార్థములుగాదు
కామలోభ మోహ కాంక్షగాదు
పంచకళలుగాదు పంచాక్షరియుగాదు।య॥ ౧౦౨
ఆదిలేదుదాని కాధారమెవ్వరో
నడుమలేదు దానినామమేమొ
తుదయుమొదలులేదు తుర్యంబుతాగాదు॥య। ౧౦౩
గాఢనిద్రగాదు ఘనజ్ఞప్తియునుగాదు
వ్రాకుకొనటఁగాదు వ్రాహంగాదు
పగలురేయిగాదు పరమాత్మరూపంబు। య॥ ౧౧౪
అదివిరాట్టుగాదు యానందమునుగాదు
యాత్మగాదు యంతరాత్మగాదు
చింతనొందబోదు చిత్కళత్వముగాదు।య॥ ౧౦౫

శ్రుతులు మూర్ఛనాంనె చింతించి చింతించి
వెత్తలు జెందిరయ్యా వేల్పులెల్ల
ఘన సనాతనాత్మ గానంగలేకను। న॥ ౧౦౬
తనువునందు పంచ తన్మాత్రలున్నట్టి
తలపులేదు సాక్షి తాను గాదు
తన్ను తాన గనదు తానే దిగంబరుఁడు। య॥ ౧౦౭
మూర్ఛనాందబోదు మూఢ[illegible]లకందదు
సాధనంబు కష్ట సాధనంబు
పట్టువిడువులేని పరిపూర్ణ యోగంబు। య॥ ౧౦౮
విష్ణుశివుడుగాడు వీరవైష్ణవుడుగాడు
బ్రహ్మనిష్ఠగాదు భక్తిగాదు
ప్రాణరూపుగాదు ప్రజ్ఞానమదిగాదు। య॥ ౧౦౯
పరమశివకళలంచు బల్కిరి కొందరు
ముక్తికాంత [illegible] మొక్కికొంత
వెదకి గానలేక విసికిరి కొందరు। య॥ ౧౧౦
జపము తపము జేసి జడలు బిగించినా
జ్ఞాన[illegible] జన్మితలకును

చూడనలవిగాదు సుఖదుఃఖమును లేదు|య|| ౧౧౧
జలధు లింకిపోయి జగములు గుల్కినా
ఒడిగుబోదు దాని జతన మేమొ
బ్రతుకు చావుల నెడి భ్రాంతులు లేనిది|| య|| ౧౧౨
నాలుగాశ్రమములు నాలుగు యోగముల్
న్మి జేపినట్టి నరుల కెల్ల
కలమిడదు వాటి సమ్మరు యచలులు|| య|| ౧౧౩
కారణంబు శివుడు కార్యంబు జీవుడు
కార్యకారణంబు గాని రయులు
గానలేరు జనులు ఘన గురుకృప చేత| య|| ౧౧౪
పూర్ణబోధ గొలుదు పురుషుండు బహుజన్మ
భాగ్యవశముచేత బుట్టవలయు
అట్లుగాక బోతె అతికష్ట సాధ్యంబు| య|| ౧౧౫
బాధలేని బోధ బ్రతికి మన్నాళ్లయియా
భావ మింతెగెలిరుగు భాగ్యశాలి
హరిహరాదులకును యాధికుండు తానయా|య||౧౧౬
జననమరణములనెడి జాడల...

మందుయింతకంటె మఱియులేదు
తిన్నవారికెల్ల దీరునురోగంబు ॥ య । ౧౧౮
మ[illegible]యనెడి మంచివైద్యునిజేరి
పరమభక్తియనెడి పథ్యముండి
దీక్షయనెడిమందు దినవాసుజనాంషు । య॥
దినముదినము దిన్ని తిన్నవారి కెల్ల
నొంటబట్టిరోగ మొదలగొట్టి
కపటజన్మవ్యాధి కనరాకఁజేయును న ౧౧౯
ఇట్టివరము గొప్ప మెవ్వరెఱుంగరు
యెరిగినట్టివారు తిరిగిరారు
తిరిగిరానిమరుగు దెలియుటకష్టంబు। య॥ ౧౨౦
మంగళంబుమీకు మద్గురుచంద్రమా
మంగళంబు మీ[illegible]హిమప్రకాశ
మంగళంబుజేసి మరిమరిమ్రొక్కెద।న॥ ౧౨౧
అవనినాశవిత్వ మాచంద్రతారార్క-
మగువిధంబు గాను నార్యమీకు
ప్రాణంబుజేసి యాసంతమొందితి।న॥ ౧౨౨

ధరణిజనులుదీని ధర్మంబు తెలిసితే
పరమసౌఖ్యమైన పదవిగల్గి
సుతులుసతులు సిరిని శోభిల్లుచుందురు య॥ ౧౨౩

అరయకలియుగమున నాకులవారింట
జనన మొందిగురుని పంచజేరి
పరమయో గి ప్రబలితిసీరీతి॥న। ౧౨౪

కనులపంచగాయ కలిమాయ వదలెను
మోక్ష భ్రాంతిపోయె మోదమాయె
గురుతులేని బయలుగొనుట ప్రాప్తంబాయె॥న। ౧౨౫

శ్రీమదనంత సనాతన అచలబోధ సిద్ధాంత సద్గురు
దత్తాత్రేయ పరంపరాచార్యులైన ఆకుల
గురుమూర్తి యోగీంద్ర విరచితంబగు
నీయాత్మలింగ శతకంబునందు
సర్వంబును
సంపూర్ణము.

శ్రీరామానుజవిలాస ముద్రాక్షరశాల విజయనగరం.

—: ప్రకటన :—

శ్రీ రామానుజ విలాస ముద్రాక్షరశాల,

మా అచ్చాఫీసునందు అన్నిరకముల అచ్చు, రూలింగు అండు బైండింగు పనులు సాధారణముగా వెలలకు చేసి, చెప్పిన టైముప్రకారము పనిచేసి యిచ్చెదము.

ఇట్లు,

తా. సంజీవిరావు అండు సన్స్,

బుక్కు సెల్లర్సు అండు స్టేషనర్సు

విజయనగరం.

అభిప్రాయాల వేదికము